
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
బుధవారం
07 మే 2025



Follow :



# ప్రజల గుండెల్లో నిలిచిపోయిన గద్దర్

## తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్

**అల్వాల్,మే 6(జనంసాక్షి):** ప్రజా గాయకుడు గద్దర్ ప్రపంచ చరిత్రలో నిలిచిపోయిన మహానుభావుడని, ఆయన జీవితమంతా ప్రజలతో కలిసి గడిపారని, అణగారిన, తాడిత, పీడిత బహుజన ప్రజల పాటల మేతుగా మారిన గద్దర్ ప్రజా వాడలలో వెలుగైన తారమని తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం గద్దర్ సేవలను గుర్తించి, నంది అవార్డుల స్థానంలో ఆయన పేరుతో "గద్దర్ అవార్డులు" ప్రదానం చేస్తున్నదని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్ వెన్నెల గద్దర్ మాట్లాడుతూ – "ఈ సంవత్సరం మా నాన్నగారైన గద్దర్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి, సినిమా కథలు, నటి–నటులు, రచయితలు, దర్శకులు, పాటల రచయితలకు 'గద్దర్ అవార్డులు' ప్రదానం చేయడం హర్షణీయమైంది అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి గారికి, గౌరవ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, టూరిజం శాఖ చైర్మన్ పాటోళ్ల రమేష్ రెడ్డి, మాజీ చైర్మన్ శ్రీనివాస్ గుప్తా, పాటల పెద్దక్క విమలక్క తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన కళాకారులను గుర్తించి ఈ అవార్డులు ఇవ్వడం ప్రశంసనీయమని వారు పేర్కొన్నారు.

**గద్దర్ ఐకాన్ అవార్డ్స్ – 2025**

సాయి అ లేఖ్య సాంస్కృతిక సేవ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన "గద్దర్ ఐకాన్ అవార్డ్స్ – 2025" కార్యక్రమంలో 39 మంది కవులు, రచయితలు, గాయకులు, సామాజిక సేవకులు, కళాకారులకు అవార్డులు ప్రదానం చేయడం జరిగింది.

**అవార్డు గ్రహీతలు:**

వరంగల్ శ్రీనివాస్, విమలక్క, దరువు అంజన్న, అంతడుపుల నాగరాజు, సీ.యల్. యాదగిరి, బాబ్జి, మోహన్ బైరాగి, నల్లమల మురళి, గోపాల్, వెంకటచారి, ఆకునూరి దేవయ్య, రేలారే గంగా, కొదారి శ్రీను, అభినయ శ్రీనివాస్, గద్దర్ సాంబన్న, డోలాక్ విజయ్, డప్పు స్వామి తదితరులు ఈ అవార్డుల కోసం ఎంపికయ్యారు.

# నేడు ఎన్నెపల్లి చౌరస్తాలో అంబేద్కర్ కాంస్య విగ్రహం ఆవిష్కరణ

**హాజరుకానున్న మంత్రులు ఎమ్మెల్యేలు కార్పొరేషన్ చైర్మన్లు ప్రజాప్రతినిధులు**
**వివిధ గ్రామాల నుంచి తరలి వస్తున్న దళిత దండు**
**వికారాబాద్ పట్టణంలో ముస్తాబైన చౌరస్తాలు**



**వికారాబాద్ జిల్లా బ్యూరో మే 7 (జనం సాక్షి) :** భారతరత్న నిమ్న జాతుల ఉద్దండుడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహం ఆవిష్కరణకు వికారాబాద్ పట్టణం ముస్తాబయింది. బుధవారం నాడు తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా పట్టణంలోని ఎన్నెపల్లి చౌరస్తా లో నూతనంగా ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి వికారాబాద్ అంబేద్కర్ యువజన సంఘం భారీ ఏర్పాట్లను చేసింది . ఈ ప్రారంభోత్సవం కార్యక్రమానికి స్పీకర్ తో పాటు ఎమ్మెల్యేలు మంత్రులు కార్పొరేషన్ చైర్మన్లు కలెక్టర్ ఎస్పీ తో పాటు జిల్లా స్థాయి అధికారులు వివిధ మండలాలకు చెందిన రాజకీయ నాయకులు హాజరుకానున్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రం ఏర్పడిన తర్వాత పట్టణానికి తలమానికంగా 12 అడుగుల అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి వికారాబాద్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో ఉన్న అంబేద్కర్ యువజన సంఘాలతో పాటు వివిధ యువజన సంఘాల నాయకులు సభ్యులు భారీగా వికారాబాద్ తరలి రావడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. గత 15 రోజులుగా దళిత సంఘాల నాయకులు వివిధ గ్రామాల్లో పర్యటించి దళిత సంఘాలను వికారాబాద్ లో జరిగే కార్యక్రమానికి తరలిరావాలని సూచించారు. ఈ మేరకు వివిధ గ్రామాల్లో గోడ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తుంది.

## మార్కెట్ కు వచ్చే రైతుల ఆకలి తీర్చడమే మా లక్ష్యం

- రైతుల కోసం మధ్యాహ్నం భోజనం ఏర్పాటు
- మార్కెట్ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా ఆధ్వర్యంలో నిర్వహణ

5



## ప్రయాణికుల ప్రాంగణం లేక మండుటెండలో ప్రయాణికుల అపసోపాలు

**బొంరాస్‌పేట, మే 6 (జనం సాక్షి):** హైదరాబాద్– బీజాపూర్ 163వ జాతీయ రహదారి తుంకిమెట్ల గ్రామానికి నిత్యం వందల సంఖ్యలో ప్రయాణికులు పరిగి, కొడంగల్, తాండూరు, హైదరాబాద్, యాద్గీర్ తదితర ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తూ ఉంటారు. పేరుకు జాతీయ రహదారి అయిన ప్రయాణికులు నిలుచుండేందుకు నిలువ నీడ లేకపోవడంతో వేసవికాలం మండుటెండలో ఆపసోపాలు పడుతున్నారు.చేసేదేమీ లేక సమీపంలోని దుకాణాలు,హోటళ్ల సముదాయాల్లో తలదాచుకుంటూ బస్సు వచ్చినప్పుడు రోడ్డుపైకి వచ్చి ప్రయాణాలు కొనసాగిస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి తుంకిమేట్ల ప్రధాన చౌరస్తాలో ప్రయాణికుల ప్రాంగణం ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## ఉద్యోగులకు టీజీవో అసోసియేషన్ వెన్నుదన్ను

- **టీజీవో నేతలను కలిసిన పదోన్నతి పొందిన మహమ్మద్ అబ్దుల్ ఖాదర్**



**హైదరాబాద్ బ్యూరో (జనంసాక్షి) :** నూతనంగా పర్సనల్ డైరక్టర్ గా పదోన్నతి పొందిన మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ టీజీవో హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో రాష్ట్ర సంఘం అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాస రావు, సంఘ రాష్ట్ర కార్యదర్శి ఎ. సత్యనారాయణలను మంగళవారం రోజున మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రభుత్వ ఉద్యోగులు, సంఘాల హక్కుల విషయంలో రాజీలేని పోరాటం.. ఉద్యోగులకు అన్ని విషయాల్లో టీజీవో అసోసియేషన్ వెన్నుదన్నుగా నిలుస్తున్న తీరు హర్షనీయమని ఈ సందర్బంగా మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ ఆనందం వెలిబుచ్చారు. ఈ సందర్బంగా టీజీవో హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో రాష్ట్ర సంఘ ప్రతినిధులు పదోన్నతి పొందిన మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ ను పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా సంఘం అధ్యక్షుడు ఎంబీ కృష్ణా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓఎంసి కేసులో కడిగిన ముత్యంలా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



**రాజేంద్రనగర్,మే6(జనం సాక్షి) :** ఓఎంసి కేసులో కడిగిన ముత్యంల నిర్దోషిగా సిబిఐ కోర్టు తీర్పును బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ యావత్తు హర్షం వ్యక్తం చేస్తుందని మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్ అన్నారు. మంగళవారం మాజీ మంత్రి నిర్దోషిగా తీర్పు వెలువడడంతో మైలార్ దేవ్ పల్లి పార్టీ కార్యాలయంలో సంబురాలు చేసుకుని, సంతోషంతో మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్లోళ్ల కుటుంబం పేద ప్రజలకు అర్పితమని స్వర్గీయ ఇంద్రారెడ్డి ఆశయ సాధన కోసం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ అఖండ విజయం సాధిస్తుందని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముఖిద్ చందా, రమేష్ ముదిరాజ్, రాము యాదవ్, రాజేష్ యాదవ్, లక్ష్మీ, అక్క సోమ శ్రీనివాస్ గుప్తా, చిరంజీవి ,ఆప్కోరాజు సరిత మహేష్ శ్రీకాంత్ రెడ్డి జగదీష్ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జగద్గిరిగుట్ట కన్యకాపరమేశ్వరి ఆలయంలో నేడు అమ్మవారి జన్మదిన వేడుకలు

- ఆలయ చైర్మన్ ప్రవీణ్ కుమార్ గుప్తా



**కుత్బుల్లాపూర్ మే 6 (జనంసాక్షి):** కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మదిన వేడుకలను బుధవారం జగద్గిరిగుట్టలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ రేగూరి ప్రవీణ్ కుమార్ గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 6 గంటలకు అమ్మవారి అభిషేకము, అలంకరణ 9 గంటలకు అమ్మవారి మూల మంత్ర హెూమము, 11 గంటలకు సామూహిక కుంకుమార్చన కార్యక్రమం, మధ్యాహ్నం ఒకటిన్నర గంటలకు అన్న సమారాధన, సాయంత్రం 6:30 గంటలకు అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అమ్మవారి జయంతి వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## పంచాయతీ రికార్డులను పరిశీలిస్తున్న తహశీల్దార్



**బషీరాబాద్,మే 06 (జనంసాక్షి):** బషీరాబాద్ మండల పరిధిలో మైల్వార్ గ్రామ పంచాయతీ కార్డులను తహశీల్దార్ వై.వెంకటేష్ పరిశీలించారు. అదేవిధంగా నర్సరీ మొక్కలను ఎండా కాలాన్ని దృష్టిలో పెట్టుకొని మొక్కలకు సకాలంలో నీరు,ఎరువులు అందిస్తూ పిచ్చి మొక్కలను తొలగిస్తూ మొక్కలకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, తదితులున్నారు.

## పర్యావరణ పరిరక్షణకు కలిసికట్టుగా కృషి చేయాలి





**మున్సిపల్ కమిషనర్ విక్రం సింహారెడ్డి**

**తాండూరు మే 6(జనంసాక్షి):** పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరు ముందుకోచ్చి కలిసికట్టుగా కృషిచేయాలి మున్సిపల్ కమిషనర్ విక్రం సింహారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ వినాయక శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆదర్శ తులసి నగర్ కాలనీలో సామాజిక బాధ్యతలో భాగంగా పర్యావరణ పరిరక్షణ ర్యాలీ ఆదర్శ తులసి నగర్ కాలనీలో నిర్వహించారు. పలు కుటుంబాలకు అవగాహనను కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ విక్రం సింహారెడ్డి మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకుని బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. రాష్ట్రీయ స్వయంసేవక్ ఆధ్వర్యంలో పర్యావరణానికి సంబంధించిన కార్యక్రమాన్ని చేయడము చాలా అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవాహక సభ్యులు కడియాల సంగమేష్, వినాయక శాఖ కార్యవాహక ఉప్పరి కృష్ణయ్య, కొత్త శ్రీనివాస్, ఆనందం, హనుమప్ప, కృష్ణకుమార్, బసవ రాజు, శంకరప్ప, తదితరులు పాల్గొన్నారు.

## భారత్‌లో ఉన్న పాకిస్తాన్ దేశస్తులను గురించి వెంటనే బహిష్కరించాలి

- ప్రధాని మోడీ హయాంలో దేశ భద్రతకే మొదటి ప్రాధాన్యత
- విచ్ఛిన్నకార వ్యక్తులు, పాకిస్తాన్ మద్దతుదారులపై నిఘా పెంచాలి
- బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి



**వికారాబాద్ మే 6 (జనంసాక్షి):** భారతదేశంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్ జాతీయులను బహిష్కరించేందుకు తక్షణ చర్య తీసుకోవాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కు భారతీయ జనతా పార్టీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పాకిస్తాన్ మద్దతుతో భారత్‌లో ఆశ్రయం పొందిన ఉగ్రవాదులు ఏప్రిల్ 22న కాశ్మీర్లో పహల్గం ప్రాంతంలో భారత హిందూ పర్యాటకులపై క్రూరమైన దాడిచేసి వారి ప్రాణాలను బలిగొన్నారని 140 కోట్ల భారతీయులను ఒక్కసారిగా అభద్రతకు గురి చేశారని, ఈ విషాద ఘటన నేపథ్యంలో కేంద్రప్రభుత్వం సింధు నది జలాల ఒప్పందాన్ని రద్దు చేసి, పాకిస్తాన్ దౌత్య సంబంధాలను తగ్గించి, పాకిస్తాన్ పౌరులకు జారీ చేసిన వీసాలను రద్దు చేయడం, పరిమిత కాలంలోపు వారిని దేశం నుండి బహిష్కరించడం వంటి చర్యలు తీసుకుందని, జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న చెల్లుబాటు అయ్యే పత్రాలు లేని గడుపు ముగిసిన పాకిస్తాన్ వీసాలు కలిగి ఉన్న లేదా వీసాలు సస్పెండ్ చేయబడిన పాకిస్తాన్ దేశస్థులను వెంటనే గుర్తించాలాని కలెక్టర్ ను కోరారు, జాతీయ భద్రతకు సంబంధించి అత్యంత కీలకమైన తీవ్రమైన అంశం కాబట్టి అట్టి వ్యక్తుల వివరాలు ఆలస్యం చేయకుండా జాగ్రత్తగా చేయాలనీ అవసరమైన విధంగా వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరినట్టు తెలిపారు. ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సదానంద్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు కోకట్ మాధవ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, అసెంబ్లీ కోఆర్డినేటర్ వడ్ల నందు, పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ అమరేందర్ రెడ్డి, రైల్వే కమిటీ మెంబర్ నరోత్తం రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు మెంబర్ సుధాకర్ ఆచారి, రాములు, నరసింహారెడ్డి, రాఘవేందర్, శ్రీకాంత్ రెడ్డి, విక్రమ్, సురేందర్ రెడ్డి, హనుమంతు, చందూలాల్, వెంకట్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శామీర్ పేట్‌లో శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద అన్న ప్రసాద వితరణ



**శామీర్ పేట (జనంసాక్షి) :** శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్నదానం నిర్వహించారు. మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం తరుపున గౌడ సంఘం ఆధ్వర్యంలో అలాగే అల్వాల్ కు చెందిన మంచాల రవీందర్-రమాదేవి దంపతులు వారి కుటుంబ సభ్యులు అన్నదానం చేపట్టారు. శామీర్‌పేటకు చెందిన బత్తిని కృష్ణ గౌడ్ -ఊర్మిళ దంపతులు, వారి కుటుంబ సభ్యులు 50 కేజీల బియ్యం అంద జేశారు. ఒంటిమామిడికి చెందిన కరుణాకర్, బొల్లారం బజార్ కు చెందిన గీతలు కూరగాయలు అందజేశారు. మజీద్ పూర్ కు చెందిన ప్రకాష్-కవితా దంపతులు అమ్మవారికి స్వీట్ ప్రసాదం సమర్పించి భక్తులకు పంపిణీ చేశారు. తుంకుంటకు చెందిన ఓం ప్రకాష్ గౌడ్ అన్నదానానికి సహకారం అందించాడు. ఎల్లమ్మ తల్లి ఆలయానికి విచ్చేసే భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

## మైలార్ దేవ్ పల్లి డివిజన్ నూతన బిజెపి రెండవ అధ్యక్షులుగా సూరెడ్డి వినయ్ రెడ్డి నియామకం



**రాజేంద్రనగర్, మే6(జనంసాక్షి):** మైలార్ దేవ్ పల్లి డివిజన్ బిజెపి రెండవ అధ్యక్షులుగా సూరెడ్డి వినయ్ రెడ్డి ని బిజెపి అధిష్టానం మంగళవారం నియమించింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సూరెడ్డి వినయ్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ ఆదేశనుసారం పార్టీ క్రమశిక్షణకు కట్టుబడి ఉండి, పార్టీ బలోపేతం దిశగా కృషి చేసిన నాకు పార్టీ గుర్తించి మైలార్దేవ్‌పల్లి డివిజన్ రెండవ అధ్యక్షుడిగా నియమించి, నాకు బాధ్యతలు అప్పగించినా పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలుపుతున్నానని ముఖ్యంగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా రాజ్ భూపాల్ గౌడ్ ,టి. శ్రీనివాస్ రెడ్డి, మల్లారెడ్డి వై శ్రీధర్, జే రవి, మల్లేష్ యాదవ్, కొమరయ్యలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వినయ్ రెడ్డి మాట్లాడుతూ ముందు నుండి ఎబివిపిలో రెండుసార్లు అసెంబ్లీ కన్వీనర్ గా, బీజేవైఎమ్‌లో రెండు సార్లు అసెంబ్లీ కన్వీనర్గా, ప్రస్తుతం అధ్యక్షుడిగా నియమించినందుకు పార్టీకి పూర్తి సమయం కేటాయిస్తానని, వ్యక్తిగతంగా ఏ ఒక్కరికి కూడ పనిచేయనని కేవలం పార్టీ ఆదేశానుసారం పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా చిన్న పెద్ద తేడా లేకుండా అందర్నీ కలుపుకొని పోయి వారి సూచనలు సలహాలు తీసుకొని పార్టీ మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలియజేశారు.

## నేడు ప్రాథమిక పాఠశాల ఎన్నకతల వేసవి శిబిరాన్ని సందర్శించిన వికారాబాద్ జిల్లా విద్యాధికారిని రేణుకాదేవి



**మోమిన్ పేట మే 6 (జనంసాక్షి):** విద్యార్థుల వేసవిలో చదువుకు దూరం కావద్దని ఉద్దేశంతో ఈ వేసవి శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. అదేవిధంగా వచ్చే విద్యా సంవత్సరం ప్రతి పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగేలా గ్రామంలోని మహిళా సంఘాలు యువకులు రైతులు అందరు కూడా సహకరించి విద్యార్థుల నమోదు పెంచాలని తెలియజేయడం జరిగింది ప్రభుత్వ పాఠశాలలలో ఉన్నతమైన ఉపాధ్యాయులు ఉండడం జరుగుతుంది కావున మీ గ్రామంలోని విద్యార్థులందరూ కూడా ప్రభుత్వ పాఠశాలలో నమోదయ్యేలాగా చొరవ చూపాలని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా వేసవి శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్న శిక్షణ ఫౌండేషన్ వారికి కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది ఇందులో పాల్గొన్నవారు మండల విద్యాధికారి బి మల్లేశం, పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు గౌరీ శంకర్, శ్రీనివాస్ రెడ్డి, విద్యాశాఖ పరిశీలకులు రజిని మేడం గారు, డి ఆర్ డి ఓ ఏపీ ఓ రాజు సార్ గారు, పాఠశాల చైర్మన్ కళావతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు రమేష్, పద్మ, ఉపాధ్యాయులు అనురాధ లక్ష్మి పాల్గొన్నారు.

## సీఐ చంద్రమోహన్‌కు ఘన సన్మానం



**చంపాపేట్ మే 6 (జనంసాక్షి):** సైదాబాద్ సి.ఐ బి. చంద్రమోహన్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆయనను స్థానిక నాయకులు మంగళవారం సైదాబాద్ పీస్ కమిటీ జనరల్ సెక్రెటరీ ఆల్ జోన్స్ కిషన్ శర్మ అడ్వకేట్, ప్రెసిడెంట్ సౌత్ ఈస్ట్ జోన్ ఖాజా ఘుజవుద్దీన్, చీఫ్ పాటర్న్ ఆల్ జోన్స్ ఆఫీస్ ముజఫర్ హుస్సేన్, జనరల్ సెక్రెటరీ సౌత్ జోన్ సయ్యద్ అహ్మద్ ఖాద్రి, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రమోద్ కుమార్ సౌత్ ఈస్ట్ జోన్ ఇంచార్జి నారాయణ రెడ్డి, మలక్ పేట్ డివిజన్ ఉపాధ్యక్షులు ఎంకె నజిరుద్దీన్, సైదాబాద్ పోలీస్ స్టేషన్ ఇంచార్జి అన్వర్ హుస్సేన్, జాకీర్ హుస్సేన్, సాహెబ్ బజ్ ఖాన్, స్థానిక నాయకులతో కలిసి ఆయనకు పూల మాలలు వేసి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భముగా సీఐ మాట్లాడుతూ.. శాంతిభద్రతల పర్యవేక్షణలో ప్రజలు పోలీసులకు సహకారం అందించాలన్నారు. నేరాల నివారణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని సూచించారు. ఈ కార్యక్రమం లో స్థానికులు పలువురు సభ్యులు మసూద్, సిద్ధికి, ఉస్మాన్, ప్రదీప్, విజయ్, రతి, బాలవత్, రాజు, జి సుభాష్ కుమార్, మదన్ బాబు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తులో వంశీకి మరింత అండగా ఉంటాం



**తాండూరు మే 6(జనంసాక్షి):** కళా రంగంలో తాను సాధించిన పలు అంతర్జాతీయ, జాతీయ రికార్డులకు గాను ప్రముఖ జాతీయ మీడియా ఇండియా టీవీలో వంశీ యొక్క డాక్యుమెంటరీ ప్రసారం కానున్న సందర్భంగా వంశీని చైర్‌పర్సన్ వారి నివాసానికి ఆహ్వానించి అభినందనలు తెలిపారు. ఇలాంటి మరెన్నో విజయాలను సాధించాలని ఆకాంక్షిస్తూ వంశీకి ఆర్థికసాయాన్ని అందించారు. భవిష్యత్తులో వంశీకి మరింత అండగా ఉంటామని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ డాకుమెంటరీలో వంశీ బాల్యం, విద్యాభ్యాసం, జన్మస్థలం తదితర విషయాలని ప్రసారం చేయనున్నారు. ఇలాంటి డాకుమెంటరీలు గతంలో పలువురు ప్రముఖ సినీ, రాజకీయ, కళా రంగాలలో రాణించిన వారివి పేర్కొనగా వంశీ తన జీవిత అంశాలని డాకుమెంటరీ రూపంలో పొందు పరిచడడం విశేషమన్నారు.

## కీసర మండల బిజెపి అధ్యక్షునిగా కోలా బాలరాజు యాదవ్ నియామకం



**కీసర,మే 06(జనంసాక్షి):** కీసర మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడిగా కోలాబాలరాజు యాదవ్ నియమిస్తూ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నియామక ప్రకటనను మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా బాలరాజు యాదవ్ మాట్లాడుతూ, బీకాం చదివి గత 23 సంవత్సరాలుగా ఆర్ఎస్ఎస్ సారధ్యంలో బీజేపీ పార్టీకి నిరంతర సేవలు అందించడం జరిగిందనీ,అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకొని మండల పరిధిలోని గ్రామాలలో బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.అనంతరం బీజేపీ ముఖ్యనాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

## తాగునీటి సమస్య పరిష్కరించాలి

- కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కన్న



**తాండూరు మే 6(జనంసాక్షి):** వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకొని తాగునీటి సమస్య పరిష్కరించాలని కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కన్న పేర్కొన్నారు. మంగళవారం ఒ ప్రకటనద్వారా తెలిపారు. ఈ సందర్భంగా కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కన్న మాట్లాడుతూ యాలాల మండల కేంద్రంలో గతవారం రోజు నుండి దళితవాడలో, బీసీ వాడలో, మైనార్టీ కాలనిలో తాగు నీరు లేక ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. వేసవికాలంలో మండల స్థాయిలో, మండల స్థాయి అధికారులు యాలాల గ్రామంపై వివక్ష చూపిస్తున్నారని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి తాగునీటి సమస్య పరిష్కారం చేయాలనీ విజ్ఞప్తి చేశారు.

## రావులపల్లి చెక్‌పోస్ట్ దగ్గర వాహనాలు తనిఖీలు



**కొడంగల్ ,మే 06(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన వడ్లకొనుగోలు కేంద్రాలకు కర్ణాటక రాష్ట్ర సరిహద్దుల నుండి వస్తున్న వడ్ల నియంత్రణ కొరకు స్పెషల్ టీం ఏర్పాటు చేశారు. మంగళవారం కొడంగల్ మండలం రావులపల్లి చెక్ పోస్ట్ దగ్గర వాహనాలను తనిఖీలు నిర్వహిస్తున్న వ్యవసాయ విస్తరణ అధికారి ఐజక్ హెరాల్డ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాల్లో పుట్టపర్తి సాయిబాబా సేవా సమితి చలివేంద్రాలు ఏర్పాటు




**మోమిన్ పేట మే 6(జనంసాక్షి):** వికారాబాద్ నియోజకవర్గం లోని మోమిన్ పేట మండలంతో పాటు నవాబుపేట మండలంలోని వివిధ గ్రామాల్లో పుట్టపర్తి సాయిబాబా సేవా సమితి ఆధ్వర్యంలో నవాబుపేట జనం సాక్షి రిపోర్టర్ బి నవీన్ రెడ్డి తన సొంత ఖర్చులతో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం హర్షించ జగ్గా విషయమని పలువురు ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు జనంసాక్షి దినపత్రికలో మండల స్థాయి రిపోర్టర్గా పని చేస్తూ ఇలాంటి సేవా కార్యక్రమాలు గీయడం గర్వించదగ్గ విషయమని పలువురు పేర్కొన్నారు

## మున్సిపల్ సిబ్బంది వేతనాలు విడుదల చేయాలని పురపాలక సంఘం శాఖ కమిషనర్‌కు వినతి



**కీసర,మే 06 (జనంసాక్షి):** రెండు నెలలుగా నిలిచిపోయిన మున్సిపల్ సిబ్బంది వేతనాలు విడుదల చేయాలని కోరుతూ నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి పురపాలక సంఘం శాఖ కమిషనర్, సలహాదారులు డైరెక్టర్ టి.కే. శ్రీదేవికి మంగళవారం వినతి పత్రం అందజేశారు. అలాగే విద్యుత్ దీపాలులేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని 3వేల విద్యుత్ దీపాలు మంజూరు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన పురపాలక సంఘం శాఖ కమిషనర్ మున్సిపల్ సిబ్బంది జీతాలు, వీధి దీపాలు వెంటనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, నక్క కిషోర్ గౌడ్, పాల్గొన్నారు.

## విదేశాల్లోనీ మత ప్రచారకులను వెంటనే తరిమి వేయాలి

- బిజెపి మండల శాఖ అధ్యక్షుడు ఆశీ రెడ్డి



**మోమిన్ పేట మే 6 (జనంసాక్షి):** నేడు భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు మోమిన్పేట్ మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు ఆశిరెడ్డిఆధ్వర్యంలో పాకిస్తాన్ దేశానికి సంబంధించిన వ్యక్తులు ఎవరైనా మన భారతదేశంలో అక్రమంగా నివసిస్తూ ఉంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండల డిప్యూటీ తహసిల్దార్ సురేష్ గారికి వినతిపత్రం అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి బీజేవైఎం ఆర్టిఐ కన్వీనర్ రఘునాథ్ రెడ్డి వెంకట్ రెడ్డి మహిపాల్ గోవర్ధన్ రెడ్డి శంకర్ కృష్ణ తదితరులు పాల్గొనడం జరిగింది భారత్ మాతాకీ అనంతరం డిప్యూటీ తహసిల్దార్ దీపక్ దినశ్రీ పత్రం సమర్పించారు.

## సన్‌ఫీస్ట్ డార్క్ ఫాంటసీ నూతన బ్రాండ్ ప్రచారం ఆవిష్కరణ

**ఖైరతాబాద్, మే 06 (జనంసాక్షి) :** సన్‌ఫీస్ట్ డార్క్ ఫాంటసీ తమ తాజా బ్రాండ్ ప్రచారణ 'ఫాంటసీ జరూరీ హై'ని ప్రారంభించినట్లు ఐటిసి లిమిటెడ్ ఫుడ్స్ డివిజన్‌లోని బిస్కెట్స్ అండ్ కేక్స్ క్లస్టర్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అలీ హారిస్ షేర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ దీనిలో అత్యంత కీలకంగా ఒక ఉత్తేజకరమైన హిందీ కవిత ఉందని, దీనిని సినిమా రూపంలో అనువదించారని చెప్పారు. జాతీయ అవార్డు గెలుచుకున్న గేయ రచయిత నేపథ్య గాయకుడు స్వానంద్ కిర్ కిరే రాయగా, బాలీవుడ్ బాద్షా షారుఖ్‌ఖాన్ పఠించిన ఈ కవిత శ్రోతలను రోజువారీ జీవితంలోని దినచర్య నుండి ఫాంటసీ యొక్క అపరిమిత అవకాశాలకు విచిత్రమైన, ప్రతిబింబించే ప్రయాణంలో తీసుకెళుతుందన్నారు. బ్రాండ్ యొక్క ప్రతిపాదన 'హర్ దిల్ కీ ఫాంటసీ'కి అనుగుణంగా సన్‌ఫీస్ట్ డార్క్ ఫాంటసీ, ప్రజలు ఊహించే, తప్పించుకునే, వ్యక్తీకరించే అనంతమైన మార్గా లను పెద్ద, చిన్న క్షణాలతో వేడుక జరుపుకుంటూనే ఉందన్నారు. ట్రాఫిక్ జామ్‌ల నుండి గ్రహాంతర యుద్ధాల వరకు, ఆఫీసు దినచర్యల నుండి అద్భుత కథల పరివర్తనల వరకు, ఈ చిత్రం ఊహయొక్క లెక్కలేనన్ని అవతారాలను పడుతుందన్నారు.

## విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాల్లో చండీ హోమం, హిరణ్యాధివాసం



**అల్వాల్, మే 6(జనంసాక్షి) :** అల్వాల్ సాయి సూర్య ఎంక్లేవ్, ఫేస్-2 మురళీకృష్ణ కాల నీ, వాసవి టెంపుల్ రోడ్ (ఐస్ ఫ్యాక్టరీ రోడ్ లప్పం గోదాం సమీపంలో) లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి సమేత నగరేశ్వర స్వామి దేవస్థానంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు మంగళవారం మూడవ రోజున అంగరంగ వైభవంగా కొనసాగాయి. కార్యక్రమానికి ఆలయ స్థపతి వేలు, ప్రముఖులు గౌరిశెట్టి మునిందర్, చంద నాగభూషణం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విగ్రహ ధాన్యాదివాస, ఉత్తాపన, ప్రాతకాల పూజ, స్థాపిత దేవతా మూల మంత్ర హవనాలు, చండీ హోమం, ఫల-పుష్ప -హిరణ్యాధివాసాలు, ప్రదోష పూజ, వేద స్వస్తి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ జరిపారు. సాయంత్రం నటరాజ్ ఆర్ట్స్ అకాడమీ వారిచే భరతనాట్య ప్రదర్శన ఆకట్టుకుంది. తీర్థ ప్రసాద వితరణతో కార్యక్రమం ముగిసింది. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి, స్వామివారి కృపకు పాత్రులయ్యారు. మహోత్సవాల ప్రతిష్ఠాపన చార్యులుగా బ్రహ్మశ్రీ తెగుళ్ల సనాతన సారథి కృష్ణ యజుర్వేద పండితులు పర్యవేక్షించారు. ఆలయ కమిటీ సభ్యులు సిరిపురం ఆనందబాబు, ప్రొద్దుటూరు నాగేశ్వరరావు, అమర శ్రీను, ఉప్పల రాంబాబు, గంగాధర్, మంచాల రవీందర్, జి. జగ్గయ్య, బచ్చు చంద్ర శేఖర్, పెద్ది రమేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**మర్పల్లి మే 06 (జనంసాక్షి):** నేటినుంచి మర్పల్లి మార్కెట్ యార్డులో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్నామని మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒక ఎకరానికి 14 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేస్తామని, ఒక క్వింటాల్ కి రూపాయలు 3371/- లని, రైతులు వివరాలు ఆన్లైన్లో నమోదు అయి ఉండాలని, పి ఏ సి ఎస్ మర్పల్లి ఆధ్వర్యంలో ఈ జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.

## జాతీయ నృత్య పోటీలలో సెరినిటి విద్యార్థి ప్రతిభ



**కీసర,మే 06(జనంసాక్షి):** ఎనిమిదవ జాతీయ నృత్య, సంగీత చాంపి యన్ షిప్ -2025 లో నాగారం సెరినిటి మోడల్ ఉన్నత పాఠశాల కు చెందిన బి. జాహ్నవి (10వ తరగతి) కూచిపూడి నృత్యంలో ద్వితీ య బహుమతి సాధించి విజయ కేతనం ఎగురవేసింది. మే 4న, కల్చరల్ ఫైన్ ఆర్ట్స్ ఫెడరేషన్ ఇండియా డార్జిలింగ్ లో నిర్వహించిన అండర్ 20 చాంపియన్ షిప్ పోటీలలో ఉత్తమ ప్రతిభను కనబరిచి జాహ్నవి ద్వితీయ బహుమతి సాధించటం అభినందనీయమని పాఠశాల కరెస్పాండంట్ నోముల జంగిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జాహ్నవి ని ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన కార్యదర్శి నోముల వసంత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మైలార్దేవ్‌పల్లి డివిజన్ నూతన బిజెపి మొదటి అధ్యక్షుడికి సన్మానం



**రాజేంద్రనగర్,మే6(జనంసాక్షి):** మైలార్దేవ్ పల్లి డివిజన్ నూతన బిజెపి మొదటి అధ్యక్షుడిగా గోదా పాండు యాదవ్ , రెండవ అధ్యక్షుడిగా సూరెడ్డి వినయ్‌రెడ్డిలను బిజెపి అధిష్టానం నియమించింది. మంగళవారం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో డివిజన్ మొదటి అధ్యక్షునిగా గోదా పాండు యాదవ్ ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతన అధ్యక్షుడిగా జి.పాండు యాదవ్ తోకల శ్రీనివాస్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ పార్టీలో క్రమశిక్షణగా ఉంటూ అందర్నీ కలుపుకొని పార్టీ బలోపేతం కు శాయశక్తులా కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అడికె జనార్ధన్, రావుల భాస్కర్, సంతు గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, బబ్లు బొమ్మ రాజు తదితరులు పాల్గొన్నారు.

## డీ-సిల్టింగ్ పనులు వేగవంతం చేయాలి



కార్పొరేటర్ జేథేందర్‌నాథ్

**అల్వాల్,మే 6(జనంసాక్షి):**
అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్ లో కుట్టియా దేవాలయం వద్ద జరుగుతున్న బాక్స్ కాలువల మట్టి తొలగించే (డీ-సిల్టింగ్) పనులను కార్పొరేటర్ రాజ్ జేథేందర్‌నాథ్ మంగళవారం పరిశీలించారు. వర్షాకాలం ముందే డ్రైన్లు శుభ్రపరచకపోతే కాలనీలు మునిగిపోవచ్చని హెచ్చరించారు. పరిశీలన సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఓపెన్ కాలువ, బాక్స్ కాలువ, వర్షపు నీటి కాలువను పూర్తిగా పరిశీలించి, మట్టి, మురుగు తొలగించి శుభ్రపరచాలి. పనులు వేగవంతం చేయాలి. నీటి ప్రవాహానికి అడ్డుగా ఉండే చెత్త మొత్తాన్ని తొలగించాలి" అని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా డీఈ రఘు, ఏఈ రవళి, పనుల పర్యవేక్షకులు అఫ్రోస్, విఘ్నేశ్ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, ఆనంద్, వెంకటేష్, దేవేందర్, రమేష్, వెంకటేష్ గౌడ్, రూపేష్, సుజిత్ ఆహా, రాయ్, త్రిపాఠి, ఆర్కే దీక్షిత్ తదితరులు ఉన్నారు.

# మే 20 దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

• కార్మికులను కట్టు బానిసత్వంలోకి నెట్టే నాలుగు కార్మికకోడ్‌లను వెంటనే రద్దు చేయాలి




**తాండూరు మే 6(జనంసాక్షి):** సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం తాండూర్ పట్టణంలో దేశవ్యాప్తంగా మే 20న సమ్మె పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం భారతదేశంలో ఉద్యోగ కార్మికులను కట్టు బానిసత్వంలోకి నెట్టే నాలుగు కార్మికకోడ్‌లను కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న దాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకున్న కనీస వేతనాలు చట్టం, ఉద్యోగ భద్రత చట్టం, 8గంటల పని విధానం, సంఘం పెట్టుకునే హక్కు ,సంఘటితంగా పోరాడే హక్కు సమ్మె హక్కు తదితర హక్కులతో కూడుకున్న అనేక చట్టాలన్నీ లేబర్ కోళ్లతో ఆవిరి అయిపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. బడా పెట్టుబడు దారులకు, యజమానులకు అనుకూలంగా తీసుకొచ్చిన నాలుగు కార్మికకోడ్‌లూ వెనక్కి తీసుకునేదాకా కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సంపన్న వర్గాల ఆస్తులు రోజురోజుకు పెరుగు తున్నాయని ఉన్నారు. ఈ విషయం పోర్బ్స్,హురున్ సంస్థల ప్రకటించిన ప్రపంచ ధనవంతుల జాబితాను చూస్తే అర్థమవు తుందని తెలిపారు. దేశ సంపదనంతా బడా బాబులకు బడా పారిశ్రామికవేత్తలకు అప్పచెప్పేందుకు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పనిచేస్తుందని విమర్శించారు. నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటాయని, ప్రజల ఆదాయాలు పెరగడంలేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఆకలితో అలమటించే జనం పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. 11జాతీయ కార్మిక సంఘాలు మే 20న జాతీయ సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయని , ప్రైవేటీకరణ విధానాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయని వారు తెలిపారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కుల,మత,విభజన రాజకీయాలు ఊపందుకున్నాయని దేశాన్ని విచ్ఛిన్నం చేస్తున్నాయని విమర్శించారు. దేశ ఐక్యత కోసం, సమగ్రత కోసం కార్మిక వర్గం కులం మతం ప్రాంతాలను పక్కకు పెట్టి ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చార కాంట్రాక్టర్ ఓట్ సోర్సింగ్ కార్మికులు స్కీమ్ వర్కర్స్ అంగన్వాడీ టీచర్స్ ఆశ వర్కర్స్ మున్సిపల్గ్ గ్రామ పంచాయతీ మధ్యాహ్న భోజనం అమాలి కార్మికులు ప్రవేట్ డ్రైవర్స్ లోడింగ్ అన్ లోడింగ్ భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ హక్కుల పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు చంద్రయ్య సిఐటియు నాయకులు భాగస్వామి ధాన్యాలు సంజీవ్ వినోద్ తదితరులు ఉన్నారు.

# ఈనెల 20న జరిగే దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేస్తాం

• 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలి • ఆశా వర్కర్లకు రూ:26000/- స్థిర వేతనం ఇవ్వాలి • పెన్షన్ రూ:10000/- ఇవ్వాలి



**కాప్రా, మే 6 (జనంసాక్షి):** తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మేడ్చల్ మల్కాజిగిరి కార్యదర్శి ఎం.రేవతి కళ్యాణి పిలుపు కుషాయిగూడ:ః కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని , కార్మికులకు కనీస వేతనాలు 26000 రూపాయలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మే 20 న జరిగే దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి ఏం రేవతి కళ్యాణి కార్మికులకు పిలుపునిచ్చారు. మంగళవారం రోజున కుషాయిగూడ ఆశా వర్కర్ల సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నుండి కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ స్వాతంత్రానికి పూర్వం 100 సంవత్సరాల క్రితం కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం ఏక పక్షంగా రద్దు చేసిందని అన్నారు. 29 కార్మిక చట్టాలని రద్దు చేసి కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని మోడీ ప్రభుత్వాన్ని విమర్శించారు. 8 గంటలు ఉన్న కార్మికుల పని గంటలు 12 గంటలకు పెంచుతుందని అన్నారు. యూనియన్‌ల ఏర్పాటు చేసుకోవాలంటే కార్మికుల అవసరాన్ని బట్టి కాకుండా అధికారికి ఇష్టం ఉంటే యూనియన్ ఏర్పాటు చేయవచ్చు అనే పరిస్థితి ఇచ్చి యాజమాన్యాల చేతిలో యూనియన్ ని పెట్టిందని విమర్శించారు. కార్మికుల సమ్మె హక్కును ప్రశ్నార్థకం చేసిందని మోడీ ప్రభుత్వాన్ని విమర్శించారు. కార్మికుల కనీస వేతనాలు అమలు చేయకుండా, స్కీం వర్కర్స్ సమస్యలను, అసంఘటిత రంగ కార్మికుల సమస్యలను గాలికొదిలేసి మోదీ ప్రభుత్వం కార్పొరేట్ లకు మాత్రం 16 లక్షల 35 వేలకోట్లు కోట్లు మాఫీ చేసిందని విమర్శించారు. దేశ వ్యాపితంగా సిఐటియు, ఏఐటీయూసీ, ఐ యన్ టి యు సి, హెచ్ యం యస్, ఐఎఫ్టీయు, టి ఆర్ యస్ కె వి లాంటి జాతీయ , రాష్ట్ర కార్మిక సంఘాలు ఈ సమ్మెలో పాల్గొంటున్నాయని కార్మిక హక్కుల కోసం జరిగే ఈ సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆశా వర్కర్లకు కేంద్ర ప్రభుత్వం కార్మికులుగా గుర్తించాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని పెన్షన్ 10000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఆశా కార్మికుల్ని కార్మికులుగా గుర్తించాలని వారికి ఈఎస్ఐ, పిఎఫ్ కల్పించాలని ప్రమాద బీమా పథకం అమలు చేయాలని, డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలోవిజయ, ప్రవీణ లలిత కవిత అన్నపూర్ణ ఆండాలు పాల్గొన్నారు

## ప్రభుత్వ భూమి కబ్జాను వెంటనే ఆపాలని తహసిల్దార్‌కు ప్రజాసంఘాల ఫిర్యాదు




**బొంరాస్ పేట, మే 6(జనంసాక్షి):** మండల పరిధిలోని సాలిండాపూర్ రెవిన్యూ పరిధిలో కొంతమంది భూకబ్జాదారులు ప్రభుత్వ భూమి కబ్జా చేసి చదును చేసే ప్రయత్నాన్ని వెంటనే ఆపాలని,గత మూడు రోజులుగా ప్రభుత్వ భూమిని చదును చేస్తున్న జెసిబిని సీజ్ చేసి,ప్రభుత్వం సర్వే చేసి వాస్తవాలను నిగ్గు తేల్చేంత వరకు ఆ భూమి జోలికి ఎవరు వెళ్లకుండా చూడాలని కోరుతూ మంగళవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తహశీల్దార్ పద్మావతికి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య, రమేష్, మొగులప్ప,శ్రీను,లక్ష్మణ్, చందు, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## అడ్డగోలుగా రోడ్డుపై పార్కింగ్



**బొంరాస్‌పేట మే 6(జనంసాక్షి):** నిత్యం వందల సంఖ్యలో బొంరాస్‌పేట మండల కేంద్రం మీదుగా వాహనదారులు రాకపోకలు కొనసాగిస్తూ ఉంటారు. వివిధ పనుల నిమిత్తము బ్యాంకు, మీసేవ కేంద్రాలకు వివిధ పనుల నిమిత్తం వచ్చే వాహనదారులు రోడ్డుకు ఇరువైపులా అడ్డగో లుగా వాహనాలు నిలిపి ఉంచడంతో అటుగా వెళ్లే భారీ వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.

## జనంసాక్షి కథనంతో చెట్టు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు



**రాజేంద్రనగర్,మే6(జనంసాక్షి):** మణికొండ మున్సిపాలిటీ పుప్పాలగూడ తిరుమలహిల్స్ కాలనీలో చెట్లు నరికివేతపై అధికారులు స్పందించారు. ఏప్రిల్27న పదేపదే చెట్ల నరికివేత పై అధికారులు చర్యలు తీసుకోవాలని జనంసాక్షి కథనంతో అధికారులు ముందుకు వచ్చి నరికివేసిన చెట్టుచుట్టూ మరోమారు నరకకుండా ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. దీంతో తిరుమలహిల్స్ కాలనీ అధ్య క్షుడు అవినాష్ కాలనీ వాసుల ద్వారా కమిషనర్ డి. ప్రదీప్ కుమార్‌కు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సంపత్ కుమార్‌లకు జనంసాక్షి యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మరిన్ని చెట్లుపెంచి పర్యావరణానికి అందించాలని వారు కోరారు.


పదే పదే పచ్చని చెట్లు నరికివేతపై అధికారులు చర్యలు తీసుకోవాలి

28 Apr 2025 - Page 3

## పెరిగిన రెమెడియం లైఫ్ కేర్ రైట్స్ ఇష్యూ వృద్ధి రేటు

**ఖైరతాబాద్, మే 06 (జనంసాక్షి) :** ఫార్మాస్యూటికల్ పరిశ్రమకు ముడి పదార్థాల సరఫరా ట్రేడింగ్, పంపిణీలో ప్రత్యేకత కలిగి ఉన్న రెమెడియం లైఫ్ కేర్ లిమిటెడ్ రైట్స్ ఇష్యూ కంపెనీ వృద్ధి పుంజుకుందని రెమెడియం లైఫ్ కేర్ లిమిటె డ్ హెూల్ టైమ్ డైరెక్టర్ ఆదర్శ్ ముంజాల్ మంగళ వారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ రైట్ ఇష్యూకు ఇన్వెస్టర్లు, షేర్ హెూల్డర్ల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. రెండో రోజు ముగిసేనాటికి 26. 03 శాతం సబ్ స్క్రిప్షన్ లభించిందని తెలిపారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**యాచారం, (జనంసాక్షి):** యాచారం మండల పరిధిలోని నందివనపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న ఎస్ ఎస్ సి 2009-10 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పదవ తరగతి చదివిన వారంతా ఒకచోట కలుసుకొని తమ పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు సరస్వతి, గోపాల్ ,ధనుంజయ ,వంశీకృష్ణ, శేఖర్ రెడ్డి, మల్లీశ్వరి, ఫక్రుదిన్, ప్రతాప్ రెడ్డి,సంతోష్, రవి కుమార్, కేశవ, కొండల్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోగ్రామ్ ఆర్గనైజర్స్ షాహిద్, శేఖర్ , సల్మాన్, పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మా రైతులతో ఆర్డిఓ సమావేశం



**యాచారం, (జనంసాక్షి):** ఫార్మా భూబాధిత రైతులతో ఆర్డిఓ అనంతరెడ్డి మంగళవారం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ అయ్యప్పతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రైతులతో మాట్లాడారు. ఫార్మాసిటీ భూ బాధిత పిఓటి భూములకు ఇంతవరకు భూములకు పరిహారం అందని భూముల రైతుల భూములకు ఫెన్సింగ్ వేసే క్రమంలో రైతులెవ్వరు అడ్డుకోకూడదని రైతులకు సూచించారు. పరిహారం అందని భూములకి త్వరలోనే పరిహారం అందేలా చర్యలు చేపడతామని సూచించారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మచ్చలేని రాజకీయ జీవితం పట్లోళ్ల దే



**రాజేంద్రనగర్,మే6(జనంసాక్షి):** ఓబులాపురం మైనింగ్ కేసులో మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని నిర్దోషిగా ప్రకటించడంతోనే అన్యాయంపై న్యాయం గెలిచిందని, రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ అర్చన జయ ప్రకాష్ పేర్కొన్నారు. మంగళవారం సబితా ఇంద్రారెడ్డి నిర్దోషిగా కోర్టులో తీర్పు వెలువడడంతో ఆమె సంతోషం వ్యక్తంచేసి డివిజన్ ప్రజలకు మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వర్గీయ ఇంద్రారెడ్డి కుటుంబం రాజకీయంలో మచ్చలేని వ్యక్తిత్వంగా నిలిచిందని ఆనాటి నుంచి నేటి వరకు కేవలం పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలుస్తూ సేవలందిస్తున్నారని, నేడు కోర్టు తీర్పుతో మరో మారు ఇంద్రారెడ్డి అభిమానులు, ప్రజల్లో సంతోషం వెల్లి విరుస్తుందని రానున్న రోజుల్లో ఇంద్రారెడ్డి ఆశయ సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ ఆమె సారథ్యంలో అఖండ విజయం సాధిస్తుందని హర్షం వ్యక్తం చేశారు.



## పేదలకు సీఎంఆర్ఎఫ్ ఒక వరం

**ఇబ్రహీంపట్నం, (జనం సాక్షి) :** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి హాజరై ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశానుసారం సీఎంఆర్ ఫ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యాల పాలై ఆసుపత్రిలో చికిత్స చేయించుకోలేని పెద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తుల నిరంజన్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్టల యాదగిరి జంగయ్య గోపాల్ పట్నం శివశంకర్ మహేందర్ పాల్గొన్నారు

## జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం విజయవంతం చేయండి అధ్యక్షుడు: చలివేంద్రం పల్లి రాజు



**జిల్లేడు చౌదరిగుడా (జనం సాక్షి) :** జిల్లేడు చౌదరిగుడా రావిర్యాల గ్రామంలో మే 8న నిర్వహించే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ భారీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని చలివేంద్రం పల్లి రాజు నాయకులను కార్యకర్తలను కలిసి దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం భారీ ఎత్తున నిర్వహిస్తున్నారు. అదేవిధంగా మంగళవారం నాడు ప్రతి గ్రామానికి వెళ్లి నాయకులకు, కార్యకర్తలకు, పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేణు వెంకటేష్ హాలీ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాహనాలు నడుపుతున్న మైనర్లకు అవగాహన



**చంపాపేట్ మే 6 (జనం సాక్షి) :** ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలోని ఆర్ వి ఆర్ ట్రేడర్ చికెన్ సెంటర్ వద్ద మైనర్లకు అవగాహన కల్పించారు. మంగళవారం హైదరాబాద్ సిపి సివి ఆనంద్, ట్రాఫిక్ అడిషనల్ సీపీ డి. జోయెల్ డేవిస్ ఐపీఎస్, ఏసిపి చంద్రకుమార్, సంతోష్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిఐ మహమ్మద్ ఆసిఫ్ ఆధ్వర్యంలో ఏ ఎస్ ఐ వి. మహేష్ బాబు పోలీస్ సిబ్బందితో తనిఖీలు నిర్వహించారు. అనంతరం చంపాపేట్ చౌరస్తా వద్ద చికెన్ యూనియన్ అసోసియేషన్ ట్రెజరర్ రామావత్ బాల్ రాజ్, వి.గణేష్ ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సంతోష్ నగర్ ట్రాఫిక్ ఏఎస్ఐ మహేష్ బాబుకు మర్యాదపూర్వకంగా కలిసి పూలు మాలలు వేసి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలీసులు నిర్వహించిన దాడుల్లో ద్విచక్ర వాహనాలు నడుపుతున్న మైనర్లను హెచ్చరించారు. కాలనీ ప్రాంతాల్లో ప్రత్యేక దాడులను కొనసాగించారు. 12 ఏళ్ల నుంచి 17 సంవత్సరాల వయ సున్న బాలురు వాహనాలు నడుపుతూ మైనర్లకు అవగాహన కల్పించారు. బాలుర తల్లిదండ్రు లతో పాటు వారికి వాహనాలిచ్చిన యజమానులు కౌన్సెలింగ్ కు హాజరుకావలసి ఉంటుందని ఏ ఎస్ ఐ చెప్పారు. తల్లిదండ్రులు, యజమానులు ఎట్టి పరిస్థితుల్లో మైనర్లకు వాహ నాలు ఇవ్వవద్దని సూచించారు. నెంబర్ ప్లేట్ మార్పిడి చేస్తే చట్టరీత్య నేరమని, హెల్మెట్ లేని, డ్రైవింగ్ లైసెన్సులు, అతివేగం, ఇతర పత్రాలు లేని పలువురు వాహనదారులపై కేసులు నమోదు చేస్తానని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ చికెన్ సెంటర్ అసోసి యేషన్ అధ్యక్షులు కృష్ణ యాదవ్, మహమ్మద్ ఆషిఫ్, మహమ్మద్ అశ్విన్, మధు, బబ్లు, మహేష్ మహమ్మద్ థావిత్ స్థానిక నాయకులు పోలీస్ సిబ్బందిలు తదితరులు పాల్గొన్నారు

## మార్కెట్ కు వచ్చే రైతుల ఆకలి తీర్చడమే మా లక్ష్యం

- రైతుల కోసం మధ్యాహ్నం భోజనం ఏర్పాటు
- మార్కెట్ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా ఆధ్వర్యంలో నిర్వహణ



**కడ్తాల్,ఆమనగల్ మే 06(జనంసాక్షి):** ఆమనగల్ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మార్కెట్కు వచ్చే రైతులకు ప్రతిరోజు మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు ఏఎంసీ చైర్మన్ యాట గీత నరసింహ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వ్యవసాయానికి వెన్నెముకలైన రైతుల శ్రమను గౌరవిస్తూ,వారిని ఆదరించే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతిరోజు మార్కెట్ కు వచ్చే రైతులకు నాణ్యమైన భోజనాన్ని అందజేస్తామని అన్నారు. మార్కెట్ కమిటీ సభ్యులు మరియు అధికారులు స్వయంగా కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమం రైతుల సంక్షేమం పట్ల మార్కెట్ కమిటీ తీసుకుంటున్న చొరవకు నిదర్శనమని పలువురు స్థానికులు అభినందించారు. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ,మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి,ఆమనగల్లు,కడ్తాల్ మండల పార్టీ అధ్యక్షుడు తెల్గమల్ల జగన్,బిచ్య నాయక్,మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాళ్ల రవీందర్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్,సీనియర్ నాయకుడు హీరాసింగ్,రాష్ట్ర కార్యదర్శి ఫరీద్,దొడ్డు కృష్ణ యాదవ్,సలీం,పర్వతాలు,మరియు రైతులు మల్లయ్య,రాములు,శ్రీనివాస్,బజారు,తదితరులున్నారు.


## తల్లిదండ్రులను వృద్ధాప్యంలో పిల్లలు ఆరోగ్యపరంగా చూసుకోవాలి

### జిల్లా సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షులు మధుసూదన్ రావు.



**మొయినాబాద్ జనం సాక్షి మే 06**
మొయినాబాద్..వృద్ధులు సీనియర్ సిటిజన్ వారిని వారి పిల్లలు ఆరోగ్యపరంగా సక్రమంగా చూసుకున్నప్పుడే బాధ్యత పిల్లలకు ఉంటుందని జిల్లా సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షులు మధుసూదన్ రావు టిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు కొంపల్లి అనంతరెడ్డి అన్నారు. మంగళవారము మొయినాబాద్ మండల కేంద్రంలోని అంజనాదేవి గార్డెన్లో సీనియర్ సిటిజన్ వృద్ధుల సమావేశం సొసైటీ వి పండు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మసుదన్ రావు కొంపల్లి అనంతరెడ్డి ఇల్లు పాల్గొని వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు వయోవృద్ధుల పోషణ 2007 నియమావళి ప్రకారం 2014ను వయోవృద్ధులకు పరిశీలించారన్నారు పైవృద్ధుల పోషణ సంక్షేమం చట్టం ప్రతి గ్రామంలోని సీనియర్ సిటిజన్ల కు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు ఈ సందర్భంగా పాండు గౌడ్ మాట్లాడుతూ ఇండియన్ క్రాస్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా సీనియర్ సిటిజన్లకు ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించడం వారి ఆరోగ్యం పట్ల వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు ప్రతి గ్రామంలో వయోవృద్ధుల సంఘాలు ఏర్పాటు చేయాలని చట్టం 2007 అందరికీ అవగాహన కల్పించాలని సూచించారు ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు సత్తయ్య సీనియర్ సిటిజన్ జిల్లా నాయకులు ఉపేందర్ టిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు కంపల్లి అనంతరెడ్డి మాజీ జెడ్పిటిసిలు కంగారు రా భాస్కర్ చంద్ర లింగం గౌడ్ ఖండిత రమేష్ సంఘర్ మల్లే ష్ గోపాల్ రెడ్డి మల్లారెడ్డి కిషన్ రామ్మోహన్ కృష్ణారెడ్డి బల్వంత్ రెడ్డి సంజయ్ రావు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి జెడ్సి సహకారంతో మరింత అభివృద్ధి... కార్పొరేటర్ రాగం



శేరిలింగంపల్లి, మే 06 (జనంసాక్షి) : శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ గా బాధ్యతలను స్వీకరించిన హేమంత్ బొర్కాడే సహకారంతో శేరిలింగంపల్లి డివిజన్ ను అభివృద్ధి పథంలో అగ్రగామిగా నిలబెడతానని డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పేర్కొన్నారు. ఈ మధ్యనే నూతన జోనల్ కమిషనర్ గా పదవీ బాధ్యతలను స్వీకరించిన జెడ్సి హేమంత్ ను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలుసుకొని పూల బొకేలు అందించి శాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రాగం మాట్లాడుతూ శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ గా ఒక ఐఏఎస్ అధికారి పదవి బాధ్యతలను స్వీకరించడం శుభపరిణామం అని, ఆయన సారథ్యంలో ఒక నిర్దిష్ట ప్రణాళికను రూపొందించుకొని శేరిలింగంపల్లి డివిజన్ సమగ్ర సంతులిత అభివృద్ధి కోసం ప్రాధాన్యత ఆక్రమంలో ముందుకు సాగుతానని కార్పొరేటర్ ఆశాభావం వ్యక్తం చేశారు. జెడ్సి మంచి పరిపాలన దక్షత కలిగిన అధికారి అని, శేరిలింగంపల్లి జోనల్ ను అన్ని రంగాలలో అద్భుతంగా తీర్చిదిద్దగలిగిన సామర్థ్యం ఆయనకు ఉందన్నారు.

## బైక్ పై వెళ్తున్న వ్యక్తిని లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి



**శంషాబాద్, మే 6 ( జనంసాక్షి )**
శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్కుడ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ముందు రోడ్డు ప్రమాదం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం నాగిరెడ్డి గూడ నుంచి శంషాబాద్ కు కూలి పని కోసం తన బైక్ టీఎస్ 07 8029 పై వెళ్తున్న అర్జున్ శంషాబాద్ మండలం నర్కూడ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ముందు రెడీమిక్స్ టిప్పర్ లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించడంతో శంషాబాద్ పోలీసులు డెడ్ బాడీని మార్చురికి తరలించారు. రెడీమిక్స్ టిప్పర్ లారీ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.